నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

రష్యా దమనకాండలో 165 మంది చిన్నారులు మృతి

కీవ్, ఏప్రిల్ 5:: ఉక్రెయిన్‌పై రష్యా దాడుల్లో ఇప్పటివరకూ 165 మంది చిన్నారులు మరణించారని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. ఉక్రెయిన్‌పై రష్యా దమనకాండ మంగళవారం 41వ రోజుకు చేరింది.

మరోవైపు బుచా సహా పలు నగరాల్లో రష్యా దళాలు పౌరులను చంపడం, ఇతర యుద్ధ నేరాలపై తాను ఐక్యరాజ్యసమితి భద్రతా సమితి దృష్టికి తీసుకువెళతానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టం చేశారు.

పౌరులను తమ దళాలు టార్గెట్ చేయలేదని వెల్లడించే ఆధారాలను ఐక్యరాజ్యసమితి భద్రతా సమితి భేటీ ముందుంచుతామని రష్యా జెలెన్‌స్కీ ఆరోపణలను తోసిపుచ్చగా ఉక్రెయిన్‌లో పౌరుల హత్యను నిరసిస్తూ మాస్కోపై తాజా ఆంక్షలు విధించేందుకు అమెరికా, యూరప్ సన్నద్ధమయ్యాయి.

ఇక ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ప్రతిఘటిస్తూ ఇప్పటివరకూ 18,500 మంది రష్యా సైనిక సిబ్బందిని మట్టుబెట్టామని, 676 ట్యాంకులను ధ్వంసం చేశామని ఉక్రెయిన్ సాయుధ బలగాలు వెల్లడించాయి. రష్యా-ఉక్రెయిన్ వార్ నేపథ్యంలో ఏప్రిల్ 4 నాటికి 42 లక్షల మంది ఉక్రెయిన్‌ను వీడారని ఐక్యరాజ్యసమితి తెలిపింది. యుద్ధం ముగిశాక తిరిగి ఉక్రెయిన్‌కు చేరుకుంటామని 79 శాతం మంది శరణార్థులు పేర్కొనడం గమనార్హం.

హైదరాబాద్ బుధవారం 6-4-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 204 పేజీలు:4 వెల: రూ.1/-

శ్రీ బాబూ జగ్ జీవన్ రామ్‌కు జయంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5:బాబూ జగ్ జీవన్ రామ్ గారి కి ఆయన జయంతి సందర్భం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శ్రద్ధాంజలి ని అర్పించాచారు.

"బాబూ జగ్జీవన్ రామ్ గారి కి ఆయన జయంతి నాడు ఇవే నమస్సు లు. స్వాతంత్ర్య ఉద్యమ కాలం లో మరియు స్వాతంత్ర్యం వచ్చిన తరువాతి కాలం లో ఆయన అందించినటువంటి అసాధారణమైన తోడ్పాటు ను మన దేశ ప్రజలు సదా స్మరించుకొంటారు. ఆయన పరిపాలన సంబంధి కౌశలాని కి మరియు పేద ల పట్ల ఆయన కు గల వ్యాకులత కు గాను ఆయన ను ఎంతగానో ప్రశంసించడం జరగుతున్నది" అని పేర్కొన్నారు.

అజీమ్ ప్రేమ్‌జీ జీవితం అందరికీ ఆదర్శప్రాయం : మంత్రి కేటీఆర్

రంగారెడ్డి, ఏప్రిల్ 5:మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఈ సిటీలో విప్రో కన్‌స్యూమర్ కేర్ ఫ్యాక్టరీని ఆ సంస్థ చైర్మన్ అజీమ్ ప్రేమ్ జీతో కలిసి మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అజీమ్ ప్రేమ్‌జీని మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి శాలువాతో సత్కరించి సన్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. అజీమ్ ప్రేమ్‌జీ వంటి గొప్ప వ్యక్తి మన మధ్య ఉండటం గొప్ప విషయమన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయం, అనుసరణీయం, మంచి పాఠం అని పేర్కొన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే ఆయన తత్వం అందరికీ ఆదర్శమని కొనియాడారు. రాష్ట్రంలోని మహేశ్వరం నియోజకవర్గంలో రూ. 300 కోట్లతో విప్రో పరిశ్రమ ఏర్పాటు చేశారు. ఈ పరిశ్రమ ద్వారా 900 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కందుకూరు, మహేశ్వరానికి చెందిన 90 శాతం మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఈ కంపెనీలో ఉత్పత్తి అయ్యే వస్తువుల తయారీలో భాగంగా ఏర్పడే కాలుష్యం బయటకు విడుదల కాకుండా జర్మన్ సాంకేతికతతో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. టీఎస్ ఐపాస్ ద్వారా సరళతర వాణిజ్యం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో 15 రోజుల్లోనే పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. కొత్త పరిశ్రమలకు రాయితీలు, మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు.

డబ్ల్యూఎండీ ఫైనాన్సింగ్‌పై బ్యాన్.. లోక్‌సభలో బిల్లు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5: సామూహిక హనానికి పాల్పడే ఆయుధాల సేకరణ కోసం నిధుల సమీకరణపై నిషేధాన్ని విధిస్తూ ఇవాళ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టింది. ఇలాంటి కార్యక్రమాల కోసం నిధులు సేకరిస్తున్న వారి ఆస్తులను సీజ్ చేసే విధంగా కేంద్రానికి మరిన్ని అధికారాలు ఇవ్వనున్నారు. వెపన్స్ ఆఫ్ మాస్ డిస్ట్రక్షన్ సవరణ బిల్లును కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ప్రవేశపెట్టారు. పెట్రో ధరలను నిరసిస్తూ విపక్షాలు ఆందోళన చేస్తున్న సమయంలో ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. 2005లోనూ డబ్ల్యూఎండీ బిల్లు పాసైనా అప్పుడు కేవలం ఆయుధాల ఉత్పత్తిని నిషేధిస్తూ మాత్రమే చట్టాన్ని చేశారు. ఆయుధాల సవరణ బిల్లుపై మంత్రి వివరణ ఇస్తూ.. డబ్ల్యూఎండీల వ్యాప్తి, డెలివరీ వ్యవస్థల నియంత్రణ కోసం ఆంక్షలను విస్తరించినట్లు ఆయన చెప్పారు. తాజా బిల్లులో కొత్తగా 12ఏ సెక్షన్ జోడించారు. దాని ప్రకారం ఆయుధాల కోసం ఎవరూ ఆర్థిక నిధులను వెచ్చించారు.

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ 'నల్లమల' వంశజుండై
అల్లల్లాడించు శత్రు అధినాయకుపై
చెల్లన 'శిశ్రు సాధుకు
చెలంగుచు సుంటి సుతులు-చెల్పితరమలా

(ఏప్రిల్ 6 నల్లమలగిరి ప్రసాద్ జయంతి..) -రాధశ్రీ

సెల్: 9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

ఆకర్షణయమైన పెట్టుబడులకు కేంద్రంగా జీనోమ్ వ్యాలీ : కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 5:ఆకర్షణీయమైన పెట్టుబడులకు జీనోమ్ వ్యాలీ కేంద్రంగా మారిందని రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం జీనోమ్ వ్యాలీలో కేటీఆర్ జాంప్ ఫార్మాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనడా తర్వాత హైదరాబాద్‌లో జాంప్ హైదరాబాద్‌లోనే పెద్ద బ్రాంచ్‌ను ప్రారంభించిందని పేర్కొన్నారు. అహ్మదాబాద్‌ను పరిశీలించిన అనంతరం.. కంపెనీ హైదరాబాద్‌ను ఎంచుకుందన్న మంత్రి.. ఈ సందర్భంగా హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కంపెనీల విస్తరణకు హైదరాబాద్‌లో అపార అవకాశాలున్నాయని తెలిపారు.

అన్ని రకాలుగా ఫార్మా సంస్థలకు జీనోమ్ వ్యాలీ అనువుగా ఉంటుందని, యూనిట్ల స్థాపనకు ఫార్మా కంపెనీలు ముందుకు రావాలన్నారు. గుజరాత్ పారిశ్రామికవేత్తలు అహ్మదాబాద్ కంటే హైదరాబాద్‌నే ఇష్టపడుతున్నారన్నారు. గ్లోబల్ వ్యాక్సిన్ ఉత్పత్తుల్లో హైదరాబాద్ వాటా 33శాతం ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు అద్భుతమైన సహకారం అందిస్తుందన్నారు. 28 రోజుల్లోనే జాంప్ ఫార్మాకు భూమిని కేటాయించామన్నారు. ప్రపంచం లోనే అతిపెద్దదైన బీ-హబ్ నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిందని తెలిపారు. బీ-హబ్ నిర్మాణంతో పాటు జీనోమ్ వ్యాలీ అభివృద్ధి కొనసాగుతుందని పేర్కొన్నారు. త్వరలో బీ-హబ్‌ను ప్రారంభించి, బయోలాజికల్ పరిశోధనలకు తోడ్పాటునందించబోతున్నామని కేటీఆర్ ప్రకటించారు.

వారి జీవితాలు భావి తరాలకు ఆదర్శం : మంత్రి తలసాని

హైదరాబాద్, ఏప్రిల్ 5: అంబేద్కర్, జగ్జీవన్ రామ్ జీవితాలు భావి తరాలకు ఆదర్శం. వారి స్ఫూర్తి తోనే సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో పాలన సాగుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన వేడుకలలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా బన్సీలాల్ పేటలోని జబ్బార్ కాంప్లెక్స్ వద్ద గల బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు మంత్రి మాఓఎఆఅ చైర్మన్ ఏర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి పూలమాలు వేసి నివాళు లర్పించారు.

అనంతరం బషీర్ బాగ్‌లో చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి, బేగంపేటలోని ఔఖ నగర్ లో, సనత్ నగర్ డివిజన్ లోని శ్యామల కుంట లలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొని నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. దళితుల కోసం తమ జీవితాలను ధార పోసిన మహా నేతలు బాబా సాహెబ్, బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అధ్వర్యంలోనే దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం లభిస్తుందని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా దళితులు అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో దళిత బంధు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. దళితులకు నిజమైన ఆత్మ బంధువు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమా లలో బన్సీలాల్ పేట, సనత్ నగర్, బేగంపేట కార్పొరేటర్ లు హేమలత, కొలన్ లక్ష్మి, మహేశ్వరి, నిర్వహకులు నారాయణ,లక్ష్మణ్, ఖీా నాయకులు నరేందర్, శ్రీహరి, శేఖర్, లక్ష్మీపతి, ప్రేమ్, అబ్బాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అభివృద్ధి సాధించాలంటే ప్రతి ఒక్కరికీ విద్య అవసరం : మంత్రి సబితారెడ్డి

రంగారెడ్డి, ఏప్రిల్ 5:సామాజిక అభివృద్ధి సాధించాలంటే ప్రతి ఒక్కరికి విద్య అవసరమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో ఆమె మాట్లాడుతూ? వికారాబాద్ జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ భవన నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ స్థలం కేటాయిస్తే నిధులు కేటాయిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న పోలీస్ కేసు విషయంలో జిల్లా ఎస్పీ నుంచి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యేలు యాదయ్య, ఆనంద్, మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్, పిఏసిఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, ఎస్పీ కోటిరెడ్డి, మెంబర్ పటేల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జేపీ నడ్డాతో బండి సంజయ్ భేటీ..

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5: బీజేపీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. ఈనెల 14 నుండి ప్రారంభం కానున్న రెండో విడత 'ప్రజా సంగ్రామ యాత్ర'పై చర్చించారు. రెండో విడత పాదయాత్ర జరిగే క్రమంలో రాష్ట్రానికి రావాలని ఆహ్వానించారు.

ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు, పార్లమెంటరీ కార్యాలయ కార్యదర్శి కామర్సు బాలసుబ్రమణ్యం, పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్‌లతో కలిసి మంగళవారం జేపీ నడ్డాను కలిసిన బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రతోపాటు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి, టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ చేపడుతున్న కార్యక్రమాలను, భవిష్యత్ కార్యాచరణపై అరగంటకు పైగా చర్చించారు.

టీఆర్ఎస్ నియంత, కుటుంబ, అవినీతి పాలనకు వ్యతిరేకంగా బీజేపీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన తొలి విడత ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం కావడంపై సంతృప్తి వ్యక్తం చేసిన జేపీ నడ్డా, రెండో విడత యాత్ర కూడా సక్సెస్ కావాలని ఆకాంక్షించారు.రెండో విడత 'ప్రజా సంగ్రామ యాత్ర'కు హాజరై సంఘీభావం తెలిపే విషయంలో సానుకూలంగా స్పందించిన జేపీ నడ్డా వీలు చూసుకుని పాదయాత్ర జరిగే సమయంలో రాష్ట్రానికి వస్తానని హామీ ఇచ్చారు. టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి, నియంత పాలనపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం చేస్తున్న పోరాటాలను ఈ సందర్భంగా జేపీ నడ్డా అభినందించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మీరు చేస్తున్న పోరాటాలు భేష్, ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారం వచ్చే అవకాశాలున్నాయి, మరింత ఉధ్రుతంగా ఉద్యమాలు చేయండి, మీకు అండగా మేమున్నామంటూ నడ్డా బండి సంజయ్‌ను ప్రోత్సహించారు.

అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితోనే తెలంగాణలో పాలన : మంత్రి ఎర్రబెల్లి

జనగామ : బాబా సాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్‌ల స్ఫూర్తితోనే తెలంగాణలో పాలన కొనసాగుతున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా జనగామలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

అనంతరం జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్.. రాజ్యాంగ పరిషత్ సభ్యుడు జగ్జీవన్ రామ్ దళితుల కోసం తమ జీవితాలను ధారపోశారన్నారు. వారిద్దరు భావితరాలకు ఆదర్శనీయులన్నారు. వారి స్ఫూర్తిని నింపుకున్న సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరుగుతుందన్నారు.

అందుకే దేశంలో ఎక్కడా లేనివిధంగా దళితబంధు పథకం అమలవుతున్నదన్నారు. రాజ్యాంగం విషయంలో సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్షాలు వక్రీకరించాయని, రాజ్యాంగ సహా, రాజ్యాంగ నిర్మాతలు అంటే కేసీఆర్‌కు ఎంతో గౌరవం ఉందన్నారు.

ఎస్సీ వర్గీకరణ, ఎస్టీల రిజర్వేషన్ల పెంపు అంశాలను కేంద్రం తన చేతుల్లో పెట్టుకుందని, మనకు సరైన న్యాయం జరిగే విధంగా రాజ్యాంగాన్ని సవరించాలన్నదే సీఎం కేసీఆర్ భావన అన్నారు. సీఎం కేసీఆర్ దళితుల ఆత్మబంధువుగా దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్న సమయంలో.. జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. దళితులు ఆర్థిక సాధికారతను సాధించేలా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలోని 17లక్షల కుటుంబాలకు పథకం కింద ఆర్థిక సాయాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నారని, దళితులు సీఎం కేసీఆర్‌ను కాపాడుకోవాలని, అండగా ఉండాలన్నారు.

అణగారిన వర్గాల గొంతుక జగ్జీవన్ రామ్ : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 5: అణగారిన వర్గాల గొంతుక బాబు జగ్జీవన్ రామ్ అని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సంస్కరణవాది, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అక్కడే ఉన్న ప్రజా గాయకుడు గద్దర్‌తో కలిసి మంత్రి కేక్ కట్ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..బాబూ జగ్జీవన్ రామ్ సమాజంలో అంటరానివారికి సమానత్వం సాధించడానికి జీవితాన్నే అంకితం చేశారన్నారు. నవభారత నిర్మాణానికి ఆయన అలు పెరుగని కృషి చేశారని పేర్కొన్నారు.ఆయన జీవితం అందరికీ ఆదర్శం అన్నారు. జీవితంలో ఆయన ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని సమాజంలోని అణగారిన వర్గాల కోసం పోరాడారన్నారు. భారతదేశపు మొదటి మంత్రి వర్గంలో కార్మిక మంత్రిగా సేవలందించారన్నారు. సమాజ అభివృద్ధి కోసం ఎన్నో కొత్త చట్టాలు, సంస్కరణలు తీసుకురావడంలో ఆయన పాత్ర మరువ లేనిదన్నారు. ముఖ్యంగా కేంద్ర వ్యవసాయ, ఆహార శాఖ మంత్రిగా ఆయన దేశంలోని ఆహార సమస్యల పరిష్కారం కోసం హరిత విప్లవానికి నాంది పలికారని చెప్పారు.

సమాజ సేవతోనే జీవితానికి సార్థకత : మంత్రి తలసాని

హైదరాబాద్, ఏప్రిల్ 5: సమాజ సేవతోనే మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం అమీర్ పేట డివిజన్‌లోని బీకే గూడ పార్క్ వద్ద శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న మిత భోజన కేంద్రం, చలివేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2011 సంవత్సరంలో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం వేసవి కాలంలో 2 నెలల పాటు మధ్యాహ్నం భోజనం అందించడం ఎంతో సంతోషదాయకం అని నిర్వాహకులను అభినందించారు. ఎంతో మంది ఆకలిని తీర్చే ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉన్న సీనియర్ సిటిజన్స్ సేవలను ప్రశంసించారు.

ఈ కార్యక్రమానికి తన వంతు సాయంగా మంత్రి రెండు లక్షల రూపాయలను చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ పార్థసారథికి అందజేశారు. అదేవిధంగా గత 11 సంవత్సరాల నుంచి చలివేంద్రం ఏర్పాటుకు సహకరిస్తున్న డాక్టర్ శ్యామసుందర్ రాజ్యం దంపతులకు మంత్రి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ట్రస్టీ సభ్యులు కృష్ణారెడ్డి, విఠల్ రెడ్డి, రామమూర్తి, బీకేఎం సత్యనారాయణ, సహదేవ్ గౌడ్, సాయి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దళితులు తలెత్తుకుని బతకాలన్నదే ప్రభుత్వ ధ్యేయం : స్పీకర్ పోచారం

నిజామాబాద్, ఏప్రిల్ 5: దళితులు తలెత్తుకుని బతకాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని కోటగిరి, రుద్రూరు, వర్ని, చందూరు, మోస్రా మండలాల పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన దళితబంధు యూనిట్లను రుద్రూరులోని జనరల్ ఫంక్షన్ హాల్ వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ..కొత్త బడ్జెట్ ప్రకారం నియోజకవర్గానికి రెండు వేల మందికి దళితబంధు పథకాన్ని అమలు చేస్తామన్నారు.

ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000 కోట్లు ఖర్చు చేస్తున్నది. ఇలా సంవత్సరానికి కొంతమంది చొప్పున అందరికి దళితబంధు అమలు చేస్తామన్నారు. ఈ పథకం లబ్ధిదారులు తమకు వచ్చిన, నచ్చిన పని చేసుకోవచ్చని సూచించారు. దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా భరించడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాహిత్య అకాడెమి
మరియు
కళల కాణాచి, తెనాలి
సంయుక్తంగా నిర్వహిస్తున్న
తెలుగు నాటకం - సాహిత్యం
(తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా)
ఒకరోజు సదస్సుకు సాహితీప్రియులందరికీ ఆహ్వానం
శనివారం, 16 ఏప్రిల్ 2022
వేదిక : తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రం, తెనాలి
కార్యక్రమం
ప్రారంభ సమావేశం : ఉదయం 10 గంటలకు
స్వాగతం : ఎస్.పి. మహాలింగేశ్వర్, ప్రాంతీయ కార్యదర్శి, సాహిత్య అకాడెమి
అధ్యక్షులు : కె. శివారెడ్డి, సంచాలకులు, తెలుగు సలహా మండలి, సాహిత్య అకాడెమి
ముఖ్య అతిథి : ఎల్.బి. శ్రీరామ్, సినీ, నాటకరంగ నటులు; రచయిత
పరిచయం : సాయిమాధవ్ బుర్రా, సినీ రచయిత, వ్యవస్థాపక అధ్యక్షులు, కళల కాణాచి
కీలకోపన్యాసం : అప్పాజోస్యుల సత్యనారాయణ, అజో-విభో ఫౌండేషన్
తేనీటి విరామం
మొదటి సమావేశం : మధ్యాహ్నం 12.00-1.30
అధ్యక్షులు : వాసిరెడ్డి నవీన్
పత్ర సమర్పణ : కె.పి. అశోక్‌కుమార్ / తెలుగు నాటకరంగం - సామాజిక ఉద్యమాలు
కందిమల్ల సాంబశివరావు / తెలుగు కథ - నాటకరంగం
బిహెచ్. పద్మప్రియ / తెలుగు నవల - నాటకరంగం
భోజన విరామం
రెండవ సమావేశం : మధ్యాహ్నం 2.15-4.00
అధ్యక్షులు : వి.ఆర్. రాసాని
పత్ర సమర్పణ : వాడ్రేవు సుందరరావు / తెలుగు నాటకరంగం - సామాజిక ప్రాసంగికత
వల్లూరు శివప్రసాద్ / తెలుగు నాటక రచనాశిల్పం
దీర్ఘాశి విజయభాస్కర్ / తెలుగు నాటకం - ప్రయోగాలు
రాజీవ్ వెలిచేటి / తెలుగు నాటకం - ఇతర భాషల సాహిత్య ప్రభావం
తేనీటి విరామం
ముగింపు సమావేశం : సాయంత్రం 4.15-5.00
అధ్యక్షులు : చెరుకుమల్లి సింగ, ఉపాధ్యక్షులు, కళల కాణాచి
ముఖ్య అతిథి : గంగోత్రి సాయి, నాటక ప్రయోక్త, నటులు
080-22245152/22130870 website: www.sahitya-akademi.gov.in

సంతాన సాఫల్య కేంద్రాలే పునరుత్పత్తి మార్గాలు కానున్నాయా..!

(షన్నా హెచ్. స్వాన్ రచించిన 'కౌంట్‌డౌన్' పుస్తక వివరాల ఆధారంగా)

ఆధునిక విశ్వ మానవాళి పునరుత్పత్తి సమస్యలను ఎదుర్కోబోతున్నారని, పురుషుల్లో శుక్ర కణ గణన (స్పెర్మ్ కౌంట్) తగ్గడం, పురుషాంగం చిన్నది కావడం, స్త్రీపురుషుల్లో పునరుత్పత్తి వ్యవస్థలు దుష్ప్రభావానికి గురికావడం లాంటి పలు సమస్యలతో మానవ జాతి భవిష్యత్తు ఉనికి ప్రమాదంలో పడనుందని అమెరికా న్యూయార్క్‌కు చెందిన 'ప్రొఫెసర్ షన్నా హెచ్. స్వాన్ మరియు స్టాసీ కొలీనో'లు సంయుక్తంగా రచించిన పుస్తకం 'కౌంట్‌డౌన్' సారాంశం ఆసక్తికర విషయాలను తెలియజేస్తున్నది. ఎన్విరాన్‌మెంటల్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ విభాగంలో ప్రొఫెసర్‌గా అపార అనుభవం కలిగిన షన్నా హెచ్. స్వాన్ పరిశోధన ఫలితాల ఆధారంగా నవ్య మానవ జాతి జీవనశైలిలో వచ్చిన మార్పుల కారణంగా కొన్ని రసాయనాలు శరీరంలోని హార్మోన్లకు అంతరాయం కలిగిస్తూ పునరుత్పత్తి సామర్థ్యాన్ని తగ్గిస్తున్నాయనే భయానక వాస్తవాన్ని వెల్లడించింది. పర్యావరణ కాలుష్యం, ప్రమాదకర రసాయనాలు, వాతావరణ ప్రతికూల మార్పుల ఫలితంగా స్త్రీపురుష పునరుత్పత్తి అవయవాలు అసాధారణ మార్పులకు గురికావడం జరుగుతుందని తెలియజేశారు. 2045 నాటికి స్త్రీపురుష జంటలు ప్రత్యామ్నాయ పునరుత్పత్తి మార్గాలను (సంతానసాఫల్య కేంద్రాలు) అన్వేషిస్తారని వివరించారు. గత 40 ఏండ్లలో పురుషుల స్పెర్మ్ కౌంట్ సగానికి పైగా తగ్గడం గమనించారు. 35 ఏండ్లు దాటిన స్త్రీలలో సంతానోత్పత్తి క్షీణత గమనించామని, గర్భస్రావ రేటు పెరుతోందని హెచ్చరించారు.

ఆధునిక వేగవంతమైన మానవ జీవనశైలిలో మనం వాడే వస్తువుల ద్వారా వెలువడే రసాయనాలు శరీరంలోని పునరుత్పత్తికి దోహదం చేసే టెస్టోస్టెరాన్, ఈస్ట్రోజెన్ లాంటి హార్మోన్లను అనుకరించడంతో సంతానోత్పత్తి మందగించడం గమనించారు. ఆహార పదార్థాల ప్యాకింగ్, తయారీ, ప్రాసెసింగ్‌లలో వాడే సాఫ్ట్ ప్లాస్టిక్‌లలో వెలువడే 'థాలేట్' రసాయనాలు అతి ప్రమాదకరంగా మారుతూ తొందరగా యుక్తవయస్సు రావడం, గర్భస్రావాలు పెరగడం, అండాశయ వైఫల్యం, అకాల ప్రసవాలు లాంటి దుష్పరిణామాలు కనిపిస్తాయని వెల్లడించింది. హార్డ్ ప్లాస్టిక్స్, ఆహార నిల్వ పాత్రలు, ఏటియంలలో వాడే నగదు రసీదుల్లో వెలువడే 'బిస్‌ఫినాల్-ఏ' రసాయనం వల్ల పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ (శుక్ర గణన) తగ్గడం, జననేంద్రియ కాన్సర్ రావడం, స్త్రీలలో సంతానోత్పత్తి తగ్గడం గమనించారు. ఈ రసాయనం వల్ల పురుషుల్లో అంగస్తంభన సమస్య, శుక్ర కణ నాణ్యత తగ్గడం, కామేచ్ఛ పడిపోవడం జరుగుతుంది. ఇదే రకమైన దుష్ఫలితాలను ప్లేమ్ రిటార్డెంట్లు, మరి కొన్ని పెస్టిసైడ్లు (అట్రాజిన్ లాంటివి) కూడా కలిగిస్తాయని గమనించాలి. బాల్యం, కౌమారదశ, యుక్త వయస్సులలో ఇలాంటి ప్రమాదకర రసాయనాలకు లోనైనపుడు పునరుత్పత్తి అవయవాలు ప్రతికూలంగా ప్రభావితం అవుతాయి. ఆనస్ (గుదము లేదా అపానము), జననేంద్రియాల మధ్య దూరం (ఆనోజెనిటల్ డిస్టాన్స్) పునరుత్పత్తి సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయి. థాలేట్ రసాయనాలు ప్రభావితం చేసే ఈ దూరం పురుషుల్లో తక్కువగా ఉన్నపుడు పురుషాంగం చిన్నది కావడంతో పాటు సంతానోత్పత్తి రేటు కూడా తగ్గుతుందని, స్త్రీల్లో ఈ దూరం ఎక్కువగా ఉన్నపుడు కూడా సంతానోత్పత్తి సంభావ్యత తగ్గుతుందని తెలిపారు. హార్మోన్లకు అంతరాయం కలిగించే ఇలాంటి రసాయనాల వల్ల 1960 నుంచి 2018 వరకు ఏడాదికి ఒక శాతం చొప్పున సంతానోత్పత్తి రేటు తగ్గడం గుర్తించారు. 2000 నుంచి 2016 మధ్య కాలంలో పిల్లల్లో ఏడాదికి 1.1 శాతం మూగవ్యధి (ఆటిజమ్ స్పెక్రమ్ డిసార్డర్) పెరగడం గమనించారు.

మానవాళి తరుచుగా వాడే సాఫ్ట్, హార్డ్ ప్లాస్టిక్ వస్తువుల్లో ఇలాంటి హార్మోన్లను ప్రభావితం చేసే ప్రమాదకర రసాయనాలు లేకుండా చూసుకోవడం, ప్రాసెస్డ్ ఆహారానికి దూరంగా ఉండడం, క్యారెట్/పొటాటో లాంటి ముడి కూరగాయలను (రా వెజిటెబుల్స్) వాడడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ఆహారాన్ని ప్లాస్టిక్‌లో నిలువ ఉంచకపోవడం, థాలేట్లు/బిస్‌ఫినాల్‌లకు బదులు సురక్షిత ప్రత్యామ్నాయ రసాయనాలు వాడడం, టెఫ్లాన్ కోటింగ్ లేని పాత్రల్లో వండడం, ప్లాస్టిక్ పాత్రలను ఓవెన్‌లో పెట్టకపోవడం, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వినియోగాన్ని నిషేధించడం, ఎలక్ట్రానిక్ ఉపకరణాల వాడకాన్ని తగ్గించడం లాంటి చర్యలు ఆరోగ్య సమస్యల తీవ్రతలను తగ్గిస్తాయి. గర్భిణి స్త్రీలు ఇలాంటి రసాయనాలకు మాత్రమే కాకుండా గాలి కాలుష్యానికి, ప్లాస్టిక్ పాక్డ్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఆధునికత పేరుతో నవ్య మానవుడు తన గోతిని తానే తవ్వుకోవడం జరుగుతోందని, దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే భావనను మేల్కొలిపి సుందర సుమధుర భవిష్యత్తుకు పునాదులు వేసుకుందాం. ఆరోగ్య పరిరక్షణ వైపుకు నవ్య యువ అడుగులు పడాలని ఆశిద్దాం. మన అస్థిత్వానికి మనమే పట్టం కడదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఈశాన్య రాష్ట్రాలను ఎంపిక చేసిన అంతర్జాతీయ గమ్యస్థానాలను అనుసంధానించేందుకు ఇంటర్నేషనల్ ఎయిర్ కనెక్టివిటీ స్కీమ్ (ఐఏసీఎస్)

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5:సామాజిక-ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి.. ఎంపిక చేసిన అంతర్జాతీయ గమ్యస్థానాలతో దేశంలో ఉన్న కొన్ని రాష్ట్రాల నుండి ఎయిర్ కనెక్టివిటీని పెంచే లక్ష్యంతో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ 'ఇంటర్నేషనల్ ఎయిర్ కనెక్టివిటీ స్కీమ్' (ఐఏసీఎస్) ప్రారంభించింది. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు మద్దతు ఇస్తున్నాయి. అస్సాం, మణిపూర్, త్రిపుర రాష్ట్ర ప్రభుత్వం గౌహతి, ఇంఫాల్ మరియు అగర్తలాలో ఎంపిక చేసిన అంతర్జాతీయ గమ్యస్థానాలకు అనుసంధానించే వివిధ మార్గాలను గుర్తించాయి. బ్యాంకాక్, ఢాకా, ఖాట్మండు, అస్సాం, మణిపూర్, త్రిపుర ప్రభుత్వాలు గౌహతి, ఇంఫాల్, అగర్తలా నగరాలలను బ్యాంకాక్, ఢాకా, ఖాట్మండు, యాంగోన్, హనోయి, మాండలే, కున్మింగ్ ఉ చిట్టగాంగ్ వంటి ఎంపిక చేసిన అంతర్జాతీయ గమ్యస్థానాలకు అనుసంధానించే మార్గాలను గుర్తించాయి. అంతర్జాతీయ ప్రమాణాలకు విమానాశ్రయాల అభివృద్ధి, మరియు ఆధునికీకరణ అనేది నిరంతర ప్రక్రియ, వాణిజ్య సాధ్యత, ట్రాఫిక్ డిమాండ్, భూమి లభ్యత మొదలైన వాటిపై ఆధారపడి.. సంబంధిత విమానాశ్రయ నిర్వహకులు ఎప్పటికప్పుడు దీనిని నిర్వహిస్తారు. ఇప్పటి వరకు ఈశాన్య ప్రాంతంలో గౌహతి, ఇంఫాల్‌లలో రెండు అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నాయి, వీటిని వరుసగా గౌహతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జీఐఏఎల్) మరియు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) నిర్వహిస్తోంది.

జీఐఏఎల్ మరియు ఏఏఐ రెండూ కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ (ఎన్ఐటీబీ) నిర్మాణాన్ని చేపట్టాయి మరియు ప్రయాణీకుల నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడంతో సహా సేవలను మెరుగుపరచడానికి తమ సంబంధిత విమానాశ్రయాలలో ఇతర అనుబంధ పనులను చేపట్టాయి. దీనికి తోడు ఈశాన్య ప్రాంతానికి/వాటికి అంతర్జాతీయ కనెక్టివిటీని పెంచడానికి ఏఏఐ కింది అభివృద్ధి పనులను చేపట్టింది:-

తి) భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని అగర్తల ఎయిర్‌పోర్ట్‌లోని కొత్త టెర్మినల్ భవనాను అంతర్జాతీయ కార్యకలాపాల కోసం ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌గా రూపొందించబడింది. తితి) అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించబడిన ఇంఫాల్ విమానాశ్రయంలో ప్రయాణీకుల నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి దాదాపు రూ.500 కోట్ల వ్యయంతో సంవత్సరానికి 2.4 మిలియన్ల ప్రయాణికుల కోసం (ఎంపీపీఏ) కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టబడింది. పౌర విమానయాన మంత్రిత్వ శాఖలోని సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వి.కె. సింగ్ (రిటైర్డ్) ఈరోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

అసక్తికరంగా జరిగిన వరుణ 2022 విన్యాసాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5:ఇండో-ఫ్రెంచ్ ద్వైపాక్షిక నావికాదళ విన్యాసం 'వరుణ-2022' 20వ ఎడిషన్ ముగింపు 03 ఏప్రిల్ 22న జరిగింది. ఈ ఏడాది సాగిన ఈ విన్యాసాలు విస్తృతమైన సముద్ర కార్యకలాపాలను కవర్ చేస్తుంది. ఎక్సర్‌సైజ్‌లోని ఈవెంట్‌తో కూడిన వ్యూహాత్మక సముద్ర దశ అధునాతన జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ వ్యూహాలు, ఫిరంగుల కాల్పుల విన్యాసాలు, నైపుణ్య ప్రదర్శనలు, పరిణామాలు, వ్యూహాత్మక యుక్తులు మరియు విస్తృతమైన వైమానిక కార్యకలాపాలపై ప్రాథమిక దృష్టి సారించింది. యూనిట్లు సమగ్ర హెలికాప్టర్‌ల ద్వారా క్రాస్ డెక్ ల్యాండింగ్‌లను కూడా చేపట్టాయి, వాటి మధ్య అధిక స్థాయి ఇంటర్‌పెరాబిలిటీని ప్రదర్శిస్తాయి.

అడ్వాన్స్‌డ్ యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ (ఎస్డబ్ల్యూ) ఎక్సర్‌సైజులపై ఫోకస్ చేయడంతో వ్యాయామం వరి దశ పురోగమించింది. సీ కింగ్ ఎంకే 42బి, సముద్ర గస్తీ ఎయిర్‌క్రాఫ్ట్ పిఒఐ, ఫ్రెంచ్ నేవీ ఫ్రిగేట్ ఎఫ్ఎస్ కోర్బెట్, సహాయక నౌక ఎఫ్ఎస్ లోయిర్ మరియు ఇతర యూనిట్లతో కూడిన ఐఎన్ఎస్ చెన్నై పూర్తి స్పెక్ట్రమ్ ఎస్డబ్ల్యూ కార్యకలాపాలపై విన్యాసాలు చేసింది.

వ్యాయామం చివరి రోజు (03 ఏప్రిల్ 22) సిబ్బంది క్రాస్ విజిట్‌లు, సీ-రైడర్‌ల క్రాస్ ఎంబార్కేషన్, మరియు ముగింపు సెషన్ నిర్వహించారు. ఈ ప్రదర్శనల్లో భాగస్వామ్యమైన యూనిట్ల పార్టిసిపెంట్స్, ఆపరేషన్స్ టీమ్‌లు సమగ్ర వివరణ కోసం ఐఎన్ఎస్ చెన్నైలో సమావేశమయ్యారు. సముద్రంలో నిర్వహించిన అన్ని పరిణామాలు విన్యాసాల భవిష్యత్తు కార్యాచరణలో సాధ్యమైన చేరికల కోసం చర్చించారు.

స్టీల్, సిమెంట్ ధరలను తగ్గించాలి

హైదరాబాద్, ఏప్రిల్ 5: పెరిగిన స్టీల్, సిమెంట్ ధరలను, జీఎస్టీని వెంటనే తగ్గించాలని గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ నర్సింగ్‌రావు (టీఎన్ఆర్), అధ్యక్షుడు సతీశ్‌కుమార్ కోరారు.

సోమవారం కొత్తపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ధరలు పెరుగుతుండటంతో నిర్మాణ రంగం మూతపడే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. దీంతో, లక్షలాది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ధరలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి నెలలో స్టీల్ ధర టన్నుకు రూ.55 వేలు ఉండగా, ప్రస్తుతం రూ.90 వేలకు పెరిగిందని తెలిపారు.

సిమెంట్ రూ.250 ఉంటే, ప్రస్తుతం రూ.400 లకు పెరిగిందని పేర్కొన్నారు. సిమెంట్‌పై 28శాతం, స్టీల్‌పై 18 శాతం జీఎస్టీని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. కొనుగోలు దారుడిపై పడుతున్న 5 శాతం జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయాలని కోరారు. పెరిగిన స్టీల్, సిమెంట్ ధరలను తగ్గించాలని డిమాండ్‌తో ఒకరోజు నిర్మాణ పనులను ఆపి వేసినట్లు తెలిపారు. అనంతరం నిర్మాణంలో ఉన్న భవనం వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు ఎ.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోర్రిశెట్టి శ్రీనివాస్, మెంబర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏడు రోజుల పాటు సాగి హైదరాబాద్‌లో ఘనంగా ముగిసిన ఏడో 'రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవ్

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5:ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా నిర్వహించిన 12వ రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవ్ (ఆర్ ఎస్ ఎం) ఏప్రిల్ 3వ తేదీన హైదరాబాద్‌లో ఘనంగా ముగిసాయి. వారం రోజుల పాటు సాగిన ఈ మహోత్సవం మార్చి 26, 27 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో రెండు రోజుల పాటు జరిగిన కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు మార్చి 29, 30 తేదీల్లో వరంగల్ లో జరిగాయి. ఏప్రిల్ 1న హైదరాబాద్ లో ప్రారంభమైన ఉత్సవాలు 3వ తేదీన ఘనంగా ముగిసాయి.

భారత ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు తో సహా పలువురు ప్రముఖులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. తెలంగాణ గవర్నర్ శ్రీమతి తమిళిసై సౌందరరాజన్, గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్ తమిళనాడు గవర్నర్ శ్రీ ఆర్ ఎన్ రవి;కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి, శ్రీ జి కిషన్ రెడ్డి, కేంద్ర సాంస్కృతిక మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్, కేంద్ర సాంస్కృతిక, విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీమతి మీనాక్షి లేఖి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీమతి ఆనంద శంకర్ జయంత్ తో సహా వివిధ కళాకారులు, ప్రముఖ శాస్త్రీయ సంగీత ప్రదర్శకులు శ్రీ పి. జయ భాస్కర్; డా. ఎల్ సుబ్రమణ్యం, ప్రముఖ సంగీత కళాకారులు శంకర్-ఈషాన్-లాయ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

2015 నుంచి కేంద్ర సాంస్కృతిక శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవాలను నిర్వహిస్తోంది. కార్యక్రమాల నిర్వహణలో ఏడు మండల సాంస్కృతిక కేంద్రాలు చురుగ్గా పాల్గొని సహకారం అందించాయి. దేశ వారసత్వం లో భాగంగా ఉన్న సంస్కృతి, కళలు, ఆహార సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా 12వ రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవం జరిగింది. ఘనమైన భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని ఆడిటోరియంలు మరియు గ్యాలరీ కి పరిమితం చేయకుండా ప్రజల్లోకి తీసుకుని వెళ్లే అంశంలో రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవం కీలక పాత్ర పోషిస్తోంది.

ప్రతిష్టాత్మకమైన "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" లక్ష్యాన్ని సాధించడానికి మరియు అదే సమయంలో కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు సమర్థవంతమైన వేదిక ను అందించడంతో పాటు ఒక రాష్ట్రానికి చెందిన జానపద మరియు గిరిజన కళలు, నృత్యం, సంగీతం, వంటకాలు మరియు సంస్కృతిని ఇతర రాష్ట్రాల్లో ప్రదర్శించడంలో ఈ ఉత్సవం ప్రధానమైన వేదికగా రూపుదిద్దుకుంది. ప్రదర్శనల ద్వారా కళాకారులు, చేతివృత్తుల కళాకారులకు జీవనోపాధి కల్పించాలన్న లక్ష్యంతో కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. ఢిల్లీ, వారణాసి, బెంగళూరు, తవాంగ్, గుజరాత్, కర్ణాటక, తెహ్రీ, మధ్యప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్ వంటి వివిధ రాష్ట్రాలు మరియు నగరాల్లో 2015 నవంబర్ నుంచి ఇప్పటి వరకు 11 రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవాలు జరిగాయి.

తొలిసారిగా తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో జరిగిన రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవాలకు ప్రజల నుంచి విశేషమైన ఆదరణ లభించింది. 12వ రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవాలలో 10 పద్మ అవార్డు గ్రహీతలు, బ్రాండ్ అంబాసిడర్‌లు పాల్గొనడమే కాకుండా ప్రదర్శనలు కూడా ఇచ్చారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఉత్సవాలలో సన్మానించడం జరిగింది.

రంగస్థల ప్రదర్శనలు

జానపద మరియు గిరిజన కళలు, నృత్యం, సంగీతం, వంటకాలు, సంస్కృతి, చేతివృత్తుల కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి జీవనోపాధి పొందేలా చూసేందుకు రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవం ఒక సమర్థవంతమైన వేదికగా నిలిచింది. సుమారు 1000 మంది కళాకారులు, పాక కళాకారులు మరియు కళాకారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించారు.

సరికొత్త దృక్పథంతో సాగిన 12వ రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. కోవిడ్-19 కళాకారులు, ముఖ్యంగా జానపద కళాకారుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. కోవిడ్ -19 మహమ్మారి నుంచి బయట పడుతున్న నేపథ్యంలో 12వ రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవం జరిగింది . ఈ కార్యక్రమం ద్వారా మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులకు అవసరమైన సహాయ సహకారాలను అందించగలిగింది. శోభా యాత్రలు నిర్వహించడం మరియు వేదికపై స్థానిక ప్రదర్శనలను నిర్వహించడం ద్వారా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కళాకారులకు సహకారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చెదుతున్న కార్యక్రమాలకు రెండు రాష్ట్రాల ప్రభుత్వాల మద్దతు సమీకరించడంలో 12వ రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవం విజయం సాధించింది.

ఇటీవల మరణించిన భారతరత్న అవార్డు గ్రహీత శ్రీమతి లతా మంగేష్కర్ కి, 100వ జన్మదినోత్సవం సందర్భంగా దిగ్గజ తెలుగు సంగీత దర్శకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు, 2020లో మరణించిన పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, 2021లోమరణించిన పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి లాంటి ప్రముఖ కళాకారులకు ఘనంగా నివాళులు అర్పించే అవకాశాన్ని 12వ రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవం కల్పించింది.

పోర్టల్‌లోని 'ఎండ్ టు ఎండ్' ఫెసిలిటేషన్ ద్వారా మౌస్‌పై ఒక క్లిక్‌తో అందరికీ పరిష్కారాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5:కేంద్ర సమాచార, ప్రసార, యువజన వ్యవహారాలు ఉ క్రీడల మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ నేడు దిల్లీలోని బ్రాడ్‌కాస్ట్ సేవా పోర్టల్‌ను ప్రారంభించారు. ప్రసార రంగంలో సులభతర వాణిజ్యంలో కొత్త అధ్యాయానికి నాంది పలికారు. బ్రాడ్‌కాస్ట్ సేవా పోర్టల్ అనేది వివిధ రకాల లైసెన్స్‌లు, అనుమతులు, రిజిస్ట్రేషన్‌లు మొదలైన వాటి కోసం బ్రాడ్‌కాస్టర్‌ల ధరకాస్తులను వేగవంతంగా ఫైల్ చేయడం, ప్రాసెస్ చేయడం కోసం ఉద్దేశించిన ఆన్‌లైన్ పోర్టల్.

ఈ సందర్భంగా శ్రీ అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ, సాంకేతికత సాయంతో వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావడానికి, మరింత జవాబుదారీతనం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్రాడ్‌కాస్ట్ సేవా పోర్టల్ అప్లికేషన్‌ల నిర్వహణ సమయాన్ని తగ్గిస్తుంది, అదే సమయంలో దరఖాస్తుదారులు పురోగతిని ట్రాక్ చేయడంలో సహాయపడుతుంది. ఈ పోర్టల్ ఇదివరకు అవసరమైన మానవ ప్రమేయాన్ని తగ్గిస్తుంది. తద్వారా మంత్రిత్వ శాఖ యొక్క సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది సులభతర వాణిజ్యం కోసం ఇది ఒక ప్రధాన అడుగు అవుతుంది.

వాటాదారుల అనుమతుల కోసం, రిజిస్ట్రేషన్, దరఖాస్తు ప్రక్రియ, దరఖాస్తులను ట్రాక్ చేయడం, ఫీజులను లెక్కింపు, చెల్లింపులను అమలు చేయడం వంటి వాటిని సులభతరం చేయడం కోసం సంపూర్ణ (360 డిగ్రీల) డిజిటల్ పరిష్కారాలు చూపుతుందని శ్రీ అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ఈ పోర్టల్ ప్రైవేట్ శాటిలైట్ టీవీ ఛానెల్‌లు, టెలిపోర్ట్ ఆపరేటర్లు, ఎంఎస్ఓలు, కమ్యూనిటీ, ప్రైవేట్ రేడియో ఛానెల్‌లు మొదలైన అన్ని వాటాదారులకు డిజిటల్ భారత్ యొక్క విస్తృత ప్రయోజనాలను ఈ సేవల ద్వారా అందిస్తుంది.

"ఈ పోర్టల్ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క 'కనీస ప్రభుత్వం, గరిష్ట పాలన' మంత్రాన్ని సాకారం చేయడంలో ఒక పెద్ద ముందడుగు అని, ఈ సరళమైన, వినియోగదారు స్నేహపూర్వక వెబ్ పోర్టల్ ప్రసారకులకు కేవలం ఒక్క మౌస్ క్లిక్‌తో ఎండ్-టు-ఎండ్ పరిష్కారాన్ని అందిస్తుంది. ఇది 900కు పైగా శాటిలైట్ టీవీ ఛానల్స్, 70 టెలిపోర్ట్ ఆపరేటర్లు, 1700 మల్టీ-సర్వీస్ ఆపరేటర్లు, 350 కమ్యూనిటీ రేడియో స్టేషన్లు (సిఆర్ఎస్), 380 ప్రైవేట్ ఎఫ్ఎమ్ ఛానళ్లే, ఇతరులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చడం ద్వారా మొత్తం బ్రాడ్‌కాస్ట్ రంగాన్ని బలోపేతం చేస్తుంది."పోర్టల్ టెస్ట్ రన్‌కు అంతిమ వినియోగదారుల నుండి సానుకూల స్పందన వచ్చినట్లు మంత్రి తెలియజేశారు. త్వరలోనే ఈ పోర్టల్ నేషనల్ సింగిల్ విండో సిస్టమ్‌కు అనుసంధానం కానుంది. పరిశ్రమ అవసరమని భావించే మరిన్ని మెరుగుదలలకు మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర మాట్లాడుతూ, కొత్త పోర్టల్ ముందు వెర్షన్ కంటే అనేక మెరుగుదలలను కలిగి ఉందని మరియు ఒక నెల ట్రయల్ వ్యవధిలో వాటాదారుల నుండి వచ్చిన సూచనలను పొందుపరిచినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రసార సంస్థ ప్రతినిధులు పోర్టల్ ప్రారంభించడాన్ని స్వాగతించారు. ఇది అప్లికేషన్లు ప్రయాణించాల్సిన దూరాన్ని మరియు దరఖాస్తు ప్రక్రియలో అవసరమైన శ్రమను గణనీయంగా తగ్గిస్తుందని వారు తెలిపారు.

భారతదేశం యొక్క వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరచడం అనేది భారత ప్రభుత్వం యొక్క కీలకమైన అంశాలలో ఒకటి మరియు బ్రాడ్‌కాస్ట్ సేవా పోర్టల్ వ్యాపారాన్ని సులభతరం చేయడం మరియు ప్రసార రంగాన్ని సాధికారత చేయడంలో ప్రభుత్వ నిబద్ధతను ఉదహరిస్తుంది.బ్రాడ్ కాస్ట్ సేవా పోర్టల్ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమం దిగువ లింక్‌లో లభ్యం అవుతుంది.

కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి వీడాలి -మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి, ఏప్రిల్ 5: కేంద్ర ప్రభు త్వం నిరంకుశ వైఖరి వీడాలని మంత్రి సబితారెడ్డి అన్నా రు. మహేశ్వరం మండల కేంద్రంలో చేపట్టిన ధర్నాకు ని యోజకవర్గం వ్యాప్తంగా ఉన్న రైతులు పెద్ద సంఖ్యలో తర లి వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి, రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనితారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీధ ర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మేయర్లు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఎంపీపీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు, రైతు లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభు త్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్లు, ఆర్కేపురం, సరూర్‌నగర్ డివిజన్లు, జెల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలు, కందుకూరు మండలం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, నాయకులు ధర్నాకు హాజరై కేంద్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు.

8, 11 తేదీల్లో చేపట్టే నిరసనలు విజయవంతం చేయాలని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్, సహకార బ్యాంక్ చైర్మన్ మంచెపాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, మాజీ మండల అధ్యక్షుడు హనుమగల్ల చం ద్రయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకులు కూన యాదయ్య, మండల రైతు బంధు చైర్మన్ పరిగి రాఘవేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, మీర్‌పేట్ డిప్యూటీ మేయర్ తీగల విక్రరెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భవానీ వెంకట్‌రెడ్డి, బడంగ్‌పేట్, తుక్కుగూడ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, జల్లెల లక్ష్మయ్య, తుక్కుగూడ మహిళా అధ్యక్షురాలు పద్మభాస్కర్‌రెడ్డి,

తల్లిని కొట్టి చంపిన కసాయి కొడుకు

నిజామాబాద్, ఏప్రిల్ 5:నిజామాబాద్ రూరల్ : తాగుడికి బానిసైన వ్యక్తి భార్యను వేధింపులతో పుట్టింటికి పంపాడు. ఆమె వెళ్లిన తర్వాత కన్న తల్లినే కాటికి పంపిన కసాయి కొడుకు ఉదంతం రూరల్ మండలంలోని తిర్మన్ పెల్లి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గంగేశ్వర్ తన తల్లి అంజమ్మతో రోజు తాగడానికి డబ్బులు కావాలని వేధించేవాడు. అతని భార్యతో మాట్లాడి సంసారానికి తీసుకురా అంటూ తల్లితో గొడవ పడే వాడు. సోమవారం రాత్రి గాంగేశ్వర్ ఇంటికి వెళ్లి తల్లి అంజమ్మతో గొడవ పడి రొట్టెల కోలతో తల్లి అంజమ్మ చెవి భాగంలో గట్టిగా కొట్టాడు. దీంతో బలమైన గాయమై అంజమ్మ (56) చనిపోయిందని రూరల్ ఎస్ఐ లింబాద్రీ తెలిపారు. సంఘటన స్థలాన్ని రూరల్ సీఐ నరేష్ సందర్శించి, పరిశీలించి మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నా మన్నా రు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి అకుంఠిత దీక్షతో పోరాడిన యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్.

మెదక్, ఏప్రిల్ 5 (నేటి నిజం ప్రతినిధి) అణగారిన వర్గాల అభ్యున్నతికి అకుంఠిత దీక్షతో పోరాడిన యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. రాజకీయవేత్తగా, సంఘ సంస్కర్తగా, సమాజంలో మార్పు కోసం ఒక వ్యక్తిగా, శక్తిగా 50 సంవత్సరాల పాటు అలుపెరగని యోధుడిగా పోరాడారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో అందరు సమానులేనని,అసమానతలు తొలగాలని సమాజ మార్పు కోసం నిరంతరంకృషిచేస్తూ కులరహిత సమాజ నిర్మాణం కోసం పరితపించి సేవ చేసిన మహనీయుడని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, వారిని ఆర్థికంగా అభివృద్ధిలోకి తెచ్చేందుకు పార్లమెంటులోనే పోరాటం చేసిన అలుపెరగని యోధుడని అన్నారు. ఆ మహానాయకుని ఆశయాలకనుగుణంగా వారు చూపిన అడుగుజాడల్లో ముందుకు నడుస్తూ ఎప్పుడు వారిని స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సమాజంలో మార్పు కోసం ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా తన వంతు సేవ చేస్తానని అన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా మెదక్ పట్టణంలో తొలగించిన బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలను యధాస్థానంలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. 2 ఎకరాల స్థలంలో కోటి రూపాయల వ్యయంతో అంబేద్కర్ భవనం నిర్మించనున్నామని, అందులో స్టడీ సర్కిల్ కూడా ఏర్పాటు చేస్తామని, భవనం నిర్వహణకు కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం కూడా చేపట్టుటకు ప్రతిపాదిస్తున్నామని అన్నారు. 6 ఎకరాల స్థలంలో జిల్లా కేంద్రంలో గురుకుల పాఠశాలలు నిర్మిస్తున్నామని అన్నారు. ఎస్సి లకు దళితబందు తో పాటు అర్హులైన పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఎస్.హరీష్ మాట్లాడుతూ చరిత్ర తెలుసుకుంటేనే చరిత్రను సృష్టించగలుగుతామని అన్నారు. ఆనాటి పరిస్థితులు, ఇప్పటి పరిస్థితులను తెలుసుకుంటేనే సమాజంలో ఇంకా ఏమి మార్పులు తేవాలో, సంస్కరణలు చేపట్టాలో ఒక అవగాహన వస్తుందని అన్నారు. జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే బ్రిటిష్ ప్రభుత్వంలో పార్లమెంటుకు వెళ్లి తన గళాన్ని విప్పాడని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో కూడా దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం పలు సూచనలు చేశారన్నారు. 30 సంవత్సరాల పాటు వివిధ శాఖలకు కేబినెట్ మంత్రిగా పనిచేసినా ఆ శాఖకు వన్నె తెచ్చాడని, వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవం తెచ్చాడని అన్నారు. 1971 లో పాకిస్తాన్ –ఇండియా యుద్ధ సమయంలో డిఫెన్స్ మినిస్టర్ గా ఉన్నారని అన్నారు. వారు ఉప ప్రధానిగా కూడా పని చేశారని గుర్తుచేశారు. అటువంటి మహనీయుని ఆశలు, ఆశయాలను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.

జిల్లా పోలిసు సూపరింటెండెంట్ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ సమానత్వం మాటల్లో కాదు ఆశయంతో ఉండాలన్నారు. అట్టడుగు, బలహీన వర్గాలు కూడా సమాజంలో ఉన్నతంగా ఉండాలని రాజ్యాంగం రిజర్వేషన్ కల్పించిందని ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని దళితులకు సూచించారు. చదువే ఆయుధమని, తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. జిల్లాలో దళితులపై దాడులకు సంబంధించి సమాచారమిస్తే వెంటనే పరిష్కరిస్తానని ఆమె తెలిపారు.

అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ సమాజంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఏ మంత్రిత్వ శాఖ ఇచ్చిన స్వతంత్రంగా కీలక నిర్ణయాలు తీసుకొని పరిపూర్ణ న్యాయం చేశారని అన్నారు.

ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న రెండు జంటలకు ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి రెండున్నర లక్షల చొప్పున ఫిక్స్ డిపాజిట్ బాండు ను అందజేశారు.

అంతకుముందు వెల్ కమ్ బోర్డు వద్ద ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, మునిసిపల్ చైర్మన్ లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైర్మన్ చంద్రపాల్, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా విద్యా శాఖాధికారి రమేష్ కుమార్, దళిత సంఘం నాయకులూ మురళి, రామస్వామి, బొందుగల నాగరాజ్, అనంతారం, శంకర్, భాస్కర్, పాతూరి రాజు, మాసాయిపేట యాదగిరి, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ మేరిటైమ్ డే నాడు భారతదేశం యొక్క సముద్ర సంబంధి గౌరవనీయ చరిత్రను స్మరించుకొన్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5:నేశనల్ మేరిటైమ్ డే నాడు భారతదేశం యొక్క సముద్ర సంబంధి గౌరవనీయ చరిత్ర ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్మరించుకొన్నారు. భారతదేశం ఆర్థిక వృద్ధి లో సముద్ర రంగాని కి ఉన్నటువంటి ప్రాముఖ్యాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, గడచిన 8 సంవత్సరాల లో భారత ప్రభుత్వం ఓడరేవుల ను కేంద్ర స్థానం లో ఉంచి అభివృద్ధి పట్ల శ్రద్ధ తీసుకోవడమైందని, ఆర్థిక వృద్ధి కి మరియు ఆత్మనిర్భర్ భారత్ యొక్క నిర్మాణాని కి ఇది ఎంతో అవసరం అన్నారు. భారత ప్రభుత్వం సముద్ర సంబంధి ఇకో–సిస్టమ్ కు మరియు వివిధత్వాని కి పూచీ పడడం కోసం సముచితమైన జాగ్రత చర్యల ను తీసుకొంటున్నది అని ఆయన అన్నారు.

"ఈ రోజు న, నేశనల్ మేరిటైమ్ డే నాడు మనం మన సముద్ర సంబంధి గౌరవనీయ చరిత్ర ను స్మరించుకొంటున్నాం. మరి భారతదేశం యొక్క ఆర్థిక వృద్ధి లో సముద్ర రంగాని కి ఉన్న ప్రాముఖ్యాన్ని ప్రముఖం గా ప్రస్తావించుకొంటున్నాం. గడచిన 8 సంవత్సరాల లో మన సముద్ర రంగం కొత్త శిఖరాల ను అందుకొంది; అంతే కాకుండా వ్యాపార కార్యకలాపాల ను మరియు వాణిజ్య కార్యకలాపాల ను ప్రోత్సహించడం లో కూడా సముద్ర రంగం తోడ్పడింది."

"గత ఎనిమిదేళ్ళ లో భారత ప్రభుత్వం ఓడ రేవులను కేంద్ర స్థానం లో ఉంచి అభివృద్ధి సాధన పట్ల శ్రద్ధ వహిస్తున్నది. దీనిలో నౌకాశ్రయాల సామర్థ్యాన్ని పెంపొందింపచేయడం తో పాటు ఇప్పటికే ఉన్న ప్రణాళికల ను ఇంకా సమర్థమైనవి గా తీర్చిదిద్దడం భాగాలు గా ఉన్నాయి. కొత్త బజారుల కు భారతీయ ఉత్పత్తులు చేరడానికి పూచీ పడడం కోసం జల మార్గాల ను వినియోగించడం జరుగుతోంది."

"ఒక పక్క మనం ఆర్థిక ప్రగతి కోసం మరియు ఆత్మనిర్భర్ భారత్ ను నిర్మించుకోవడం కోసం మేరిటైమ్ సెక్టర్ యొక్క సామర్థ్యాన్ని ఉపయోగించుకొంటూనే, దీనితో పాటు భారతదేశం యొక్క గౌరవశాలి మరీన్ ఇకో–సిస్టమ్, వివిధత్వం లు సురక్షితం గా ఉండేలా పూచీ పడడం కోసం సముచితమైనటువంటి జాగ్రత చర్యల ను కూడా తీసుకొంటున్నాం." అని పేర్కొన్నారు.

దేశాన్ని స్వావలంబనగా మార్చడంతో పాటు గ్లోబల్ సప్లయ్ చైన్ కార్యాచరణకు ముఖ్యమైన సహకారం-శ్రీ సర్బానంద సోనోవాల్ నొక్కిచెప్పాం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5:కఠినమైన కోవిడ్ సమయాల్లో దేశాన్ని స్వావలంబనగా మార్చడంలో మరియు ప్రపంచ సరఫరా గొలుసును కార్యాచరణలో ఉంచడంలో నావికుల యొక్క ముఖ్యమైన సహకారాన్ని కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ డ జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ నొక్కిచెప్పారు.

59వ జాతీయ మారిటైమ్ దినోత్సవ వేడుకలో నౌకాదళంలోని భాగస్వాములందరినీ అభినందిస్తూ భారీ సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ మన భారతీయ నావికులు ధైర్యంగా భారతదేశ జెండాను ప్రపంచమంతటా ఎగురవేయడంలో ధైర్యంగా కొనసాగారని కేంద్ర మంత్రి అన్నారు. కోవిడ్–19 మహమ్మారి తీవ్ర స్థాయిలో ఉన్న సమయంలో కూడా 2021లో 2,10,000 మందికి పైగా భారతీయ నావికులు భారతీయ మరియు విదేశీ నౌకల్లో సేవలందించారనే వాస్తవం నుండి ప్రపంచ సరఫరా గొలుసును నిర్వహించడంలో భారతీయ నావికులు పోషించిన పాత్రను బాగా అంచనా వేయవచ్చని ఆయన అన్నారు.

ఇది భారతీయ మరియు ప్రపంచ వాణిజ్య మరియు వాణిజ్య కార్యకలాపాలకు అవాంతరాలు లేకుండా కొనసాగేలా కూడా నిర్ధారిస్తుంది అని ఆయన అన్నారు. మహమ్మారి కాలంలో ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న మన భారతీయ నావికులతో కలిసి మన ప్రాచీన భారతీయ తత్వశాస్త్రం మరియు వసుదైవ కుటుంబ తత్వశాస్త్రం లేదా ప్రపంచం మొత్తం ఒకే కుటుంబం అని శ్రీ సోనోవాల్ అన్నారు.

2070 నాటికి భారతదేశం నికర శూన్య లక్ష్యాలను సాధిస్తుందని ప్రధాన మంత్రి ప్రకటించారని శ్రీ సోనోవాల్ చెప్పారు.

దీని ప్రకారం ఈ సంవత్సరం జాతీయ సముద్రయాన దినోత్సవం థీమ్ 'ప్రొపెల్లింగ్ ఇండియన్ మారిటైమ్ ఇండస్ట్రీ టు నెట్ జీరో' సముచితమైనదని తెలిపారు. గ్లోబల్ సప్లర్ క్యాప్ లేదా దేశీయ నౌకలపై ఐఎంఓ గ్రీన్‌హౌస్ వాయు ఉద్గార నిబంధనలను అమలు చేసినా లేదా 2070 నాటికి నికర జీరోకు చేరుకోవడానికి యూఎన్ఎఫ్‌సీసీకి కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీలకు కట్టుబడి సముద్రతీర పరిశ్రమలో, పర్యావరణ పరిరక్షణకు భారతదేశం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.

ప్రధానమంత్రి కలను సాధించడంతోపాటు మారిటైమ్ ఇండియా విజన్ 2030 ద్వారా ముందుకు సాగుతున్నట్లు రాబోయే సంవత్సరాల్లో భారతదేశం సముద్ర రంగం ద్వారా ప్రపంచానికి నాయకత్వం వహిస్తుందని తాను విశ్వసిస్తున్నానన్నారు.

ప్రపంచ షిప్పింగ్‌లో భారతీయ నావికుల వాటా 2016 మరియు 2019కు మధ్య 25% పెరిగిందని మంత్రి వివరించారు.

గత 3 సంవత్సరాలలో ప్రభుత్వం చేపట్టిన చర్యల కారణంగా భారతీయ క్రూయిజ్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు.

రాబోయే దశాబ్దంలో, పెరుగుతున్న డిమాండ్ మరియు పునర్వినియోగపరచలేని ఆదాయాల కారణంగా భారత క్రూయిజ్ మార్కెట్ 8 రెట్లు పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

సముద్ర కమ్యూనిటీ చేసిన అద్భుతమైన సహకారాన్ని కూడా శ్రీ సోనోవాల్ ప్రశంసించారు మరియు లాజిస్టిక్ ఖర్చులను తగ్గించడానికి మరియు షిప్పింగ్‌ను సులభతరం చేయడానికి ప్రభుత్వం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ని ప్రోత్సహిస్తోందని మరియు భారతీయ సముద్ర రంగం ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేస్తోందని తెలియజేశారు.

ఈరోజు ఉదయం సఫ్దర్‌జంగ్ సమాధి వద్ద సహాయ మంత్రి శ్రీ శంతను ఠాకూర్ వాకథాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, డీజీ షిప్పింగ్, పోర్ట్ అధికారులు మరియు ఎన్‌సిఆర్ ఎంటీఐలో ఉన్న మారిటైమ్ ఇన్‌స్టిట్యూట్‌ల నుండి సుమారు 600 మంది ట్రైనీ క్యాడెట్‌లు, టీచింగ్ ఫ్యాకల్టీలతో పాటు ఎన్‌సిఆర్ ప్రాంతానికి చెందిన మర్చంట్ నేవీ అధికారులు కూడా పాల్గొన్నారు.

1919 ఏప్రిల్ 5న అంటే సరిగ్గా 103 సంవత్సరాల క్రితం జరిగిన చారిత్రక ఘటన కారణంగా జాతీయ సముద్రతీర దినోత్సవం ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకుంది. 5 ఏప్రిల్ 1919న భారతీయ పతాకం క్రింద మొదటి నౌక అయిన ఎస్ఎస్ లాయల్టీ ముంబై నుండి లండన్‌కు బయలుదేరింది.

భారత జాతీ యావత్తు గర్వించదగ్గ వ్యక్తి డా. బాబు జగ్జీవన్ రామ్

–విద్యతోనే ఆర్థిక, సామాజిక అసమానతలు తొలుగుతాయి.
–చదువుతోనే తరాల అంతరాన్ని రూపుమాపవచ్చు
–జిల్లా కలెక్టర్ హనుమంతరావు

సంగారెడ్డి, ఏప్రిల్ 05 (నేటి నిజం ప్రతినిధి) మంగళవారం బాబు జగ్జీవన్ రామ్ 114వ జయంతోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎస్ పి రమణ కుమార్, జెడ్పి చైర్ పర్సన్ మంజుశ్రీ, అందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్,అదనపు కలెక్టర్ రాజర్షి షా, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి ఆర్ అండ్ బి ఆఫీస్ పక్కన గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరంషెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత జాతీయావత్తు గర్వించదగ్గ మహనీయుడు బాబు జగ్జీవన్ రామనీ, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సమాజంలోని అసమానతల నిర్మూలనకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. మహనీయులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాలను కొనసాగించి వారి స్ఫూర్తితో ఉన్నతంగా ఎదగాలన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలతో ప్రతి ఒక్కరు ప్రేరణ పొందాలని సూచించారు.విద్యతోనే ప్రతి వ్యక్తి దిశ దశ మారుతుందని, తరతరాల అంతరాన్ని పేదరికాన్ని పోగొడుతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం పోటీ పరీక్షలకు నాణ్యమైన శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో త్వరలోనే శిక్షణ కేంద్రం ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా అందిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. వందమంది ఎస్సీ ,వంద మంది ఎస్టీలకు మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అన్ని వసతులతో రెసిడెన్షియల్ భవనాన్ని వెతుకుతున్నామని, వీలైతే అంబేద్కర్ జయంతి నాడు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు చేపట్టామని కలెక్టర్ వెల్లడించారు.

యువత, విద్యార్థులకు జీవితంలో పైకి రావాలన్న పట్టుదల ఉండాలని, ఆ మేరకు లక్ష్యంతో సాధించాలని ఉద్బోధించారు. విద్యార్థులు చదువు పై దృష్టి కేంద్రీకరించాలన్నారు.

ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి అన్ని విధాలా కృషి చేస్తుందని, దళిత బంధు డబ్బులు ఇచ్చి వదిలివేయడం లేదని, లబ్ధిదారులు తమ రంగంలో విజయం సాధించేలా జిల్లా యంత్రాంగం వెన్నంటే ఉందన్నారు. రానున్న రోజుల్లో దళితులు అన్ని విధాలా సమానంగా ఎదుగుతారని, ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని మరింత ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ కోరారు.

జెడ్పి చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సమాజ సేవ కోసం పుట్టిన నాయకుడని, ఆయన స్ఫూర్తితోనే నాటి పాత రోజుల్లో ఉన్న దళితులతో పోల్చితే నేటి దళిత కుటుంబాల లో ఎంతో మార్పు వచ్చిందన్నారు. సమాజంలో మేము గొప్పగా బతకగలం అన్న ఆత్మస్థైర్యం వారిలో నిండుగా ఉందన్నారు.

దళితుల శ్రేయస్సు కోసం పాటుపడిన మహనీయుల ఆశలు, ఆశయాలు నెరవేరుతున్నవని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను దళితుల కోసం అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమాజానికి మంచి నాయకులను ఎన్నుకుని, నవ సమాజ నిర్మాణానికి భావితరాలు ముందుకు రావాలన్నారు. ముందుగా యువతలో మార్పు రావాలని , తమ బుద్ధికుశలత లతో దేశానికి ఉపయోగపడాలని, సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.

జిల్లా ఎస్పీ రమణకుమార్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను ఆచరించాలని, వారి స్ఫూర్తి మార్గదర్శకం కావాలన్నారు.

అందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ,డాక్టర్ అంబేద్కర్, బాపు పూలే లాంటి మహనీయులు దేశం కోసం, అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సమసమాజ స్థాపనకు కృషి చేశారని కొనియాడారు. అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్ తోనే తాను అందోల్ నియోజకవర్గం శాసనసభ్యుడిగా ఎంపికైనట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

పేద ప్రజల్ని ,తన జాతి కోసం పరితపిస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తు.చ తప్పకుండా అమలుకు శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. వారి ఆశయ కృషి కోసం ఎంత వరకు పని చేస్తున్నామన్నది మనకు మనం ప్రశ్నించుకోవలసిన అవశ్యకత ఉందన్నారు.

ఈ తరం వారికి మహనీయుల జీవిత చరిత్రల గురించి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందని, అన్ని లైబ్రరీలలో వారి జీవిత చరిత్రలు ఉండేలా చూడాలన్నారు.

దళితుల జీవితాల్లో అన్ని విధాల వెలుగులు తీసుకురావాలని మరింత వెనుకబడి ఉన్న వారిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉందని భావించిన ప్రభుత్వం దళిత బందు కు శ్రీకారం చుట్టిందన్నారు. దళిత బందు తో నేరుగా లబ్ధిదారునికి వంద శాతం సబ్సిడీ గా 10 లక్షల రూపాయలు అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దాదాపు ఐదు లేదా ఆరు సంవత్సరాలలో వెనుకబడి ఉన్న దళితుల జీవితాల్లో మార్పు తీసుకురానుందన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న సహకారం తో, మనతో పాటు మన జాతి పురోగతికి, అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. జాతిని చైతన్యం చేసినప్పుడే ఆర్థికంగా, సామాజికంగా, న్యాయపరంగా అన్ని విధాలా అభివృద్ధి చెందుతామన్నారు. దళితుల అభివృద్ధి చదువు తోనే ముడిపడి ఉందన్నారు. బాబు జగ్జీవన్ గారి ఆశయాలకు కృషి చేయాలని, వారు చూపిన మార్గంలో నడవాలని యువతకు సూచించారు.

అదనపు కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప వ్యక్తి ఉన్నత చదువులు చదవడమే కాకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడ్డారని, ఆయనవల్లే సామాజిక న్యాయం సాధ్యమైందని కొనియాడారు. ఆర్థికంగా అభివృద్ధి ఉంటే సామాజికంగా న్యాయం చేకూరుతుందన్నారు. యువత విద్యార్థులు నిబద్ధతతో కూడిన జీవితాన్ని అలవర్చుకుని జీవితంలో విజయవంతంగా నిలబడాలన్నారు. భవిష్యత్తులో మంచి హోదాలో ఉన్నతంగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.

మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, వివిధ కుల సంఘాల నాయకులు నాగయ్య,

ఎస్. చంద్రయ్య, మాణిక్యం, అనంతయ్య, పోలీస్ రామచంద్రయ్య సామ్రాట్ గోవింద్, వైద్యనాథ్,బీరా యాదవ్ మల్లయ్య, శేఖర్ ,దర్శన్, నాగల్ గిద్ద జడ్పిటిసి రాజు, తదితర నాయకులు బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు.

పలువురు దళిత సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి కృషి చేయాలని, అదేవిధంగా జిల్లాలో ఎస్సీ స్టడీ సర్కిల్ 365 రోజులు శిక్షణ ఇచ్చేలా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్ ను కోరారు.

కార్యక్రమానికి ముందు సాంస్కృతిక సారథి కళాజాత బృందం బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర పై పాడిన పాటలు ఆహూతులను అలరించాయి.

డప్పోళ్ళ రమేష్ రచించిన "సామాజిక దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్" పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ,ఎస్పి, జెడ్పి చైర్ పర్సన్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ రాధికా రామణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు,యువత, మహిళలు, వసతి గృహ అధికారులు, తదితరులు హాజరైనారు.

కరోనా తగ్గుముఖం.. దేశంలో భారీగా తగ్గిన కొత్త కేసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5:దేశంలో కరోనా మహమ్మారి తగ్గుముఖం పడుతున్నది. గత కొద్ది రోజులుగా వరుసగా రోజువారీ కేసులు తగ్గుతూ వస్తున్నాయి. తాజాగా గడిచిన 24 గంటల్లో కేవలం 795 కేసులు రికార్డయ్యాయని కేంద్ర కుటుంబ ఆరోగ్యమంత్రిత్వ శాఖ మంగళవారం తెలిపింది. కొత్తగా 1,280 మంది బాధితులు కోలుకొని డిశ్చార్జి అయ్యారు. వైరస్ కారణంగా 58 మంది మృతి చెందారు. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసులు 12,054కు పడిపోయాయి. కొత్త కేసులతో కలిపి దేశంలో మొత్తం కేసుల సంఖ్య 4,30,29,839కు చేరింది.ఇందులో 4,24,96,369 మంది కోలుకున్నారు. మహమ్మారితో 5,21,416 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం దేశంలో కొవిడ్ రికవరీ రేటు 98.67శాతం ఉందని, రోజువారీ పాజిటివీటీ రేటు 0.17శాతానికి పడిపోయిందని ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటి వరకు 79.15కోట్ల కొవిడ్ టెస్టులు చేశామని, గత 24 గంటల్లో 4.66లక్షల పరీక్షలు చేసినట్లు పేర్కొంది. టీకా డ్రైవ్‌లో భాగంగా ఇప్పటి వరకు 1,84,87,33,081 డోసులు పంపిణీ చేసినట్లు వివరించింది.

తెలంగాణ రైతుల పట్ల కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది

రంగారెడ్డి, ఏప్రిల్ 5:తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నదని రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పారుపల్లి దయాకర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, డివిజన్ అధ్యక్షుడు ఆకుల అర్వింద్ కు మార్ అన్నారు. ధాన్యం కొనుగోలు పై కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం సరూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం ముందు డివిజన్ టీఆర్ఎస్ నాయకులు నిరసన దీక్ష చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు వారం రోజుల పాటు ధర్నాలు, రాస్తా రోకోలు నిర్వహిస్తామని తెలిపారు.

నాయకులు లోడి నర్సింహాగౌడ్, సుదర్శన్ ముదిరాజ్, జంగారెడ్డి, రాఘవేంద్రగుప్త, ఇస్మాయిల్, సలీం, రాము పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం పంజాబ్ రాష్ట్రంలో కొనుగోలు చేసే విధంగా రాష్ట్రంలో పండించిన ధాన్యాన్ని రెండు పంటలు కొనుగోలు చేయాలని లేని పక్షంలో ధాన్యం కొనుగోలు చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని టీఆర్ఎస్ నాయకులు తెలిపారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిరసనగా సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి నిరసన దీక్ష చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ, రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ రైతులు నష్ట పోవద్దని రైతుల పక్షాన ఉంటూ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సురసాని సురేందర్‌రెడ్డి, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, సత్యనా రాయణ, చిర్ర సాయిలు, ఎలుక మేఘనాథ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖ

'ఐకమత్యమే మహా బలం'.. పార్లమెంటరీ భేటీలో సోనియా గాంధీ

న్యూఢిల్లీ,ఏప్రిల్ 5:అన్నిస్థాయిల్లో ఐకమత్యం ఉంటేనే పార్టీ తిరిగి జవసత్వాలను పొందగలుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ స్పష్టం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు అందర్నీ ఎంతో షాక్‌కు గురిచేశాయని, ఎంతో బాధించాయన్న విషయం తనకు తెలుసని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ అధ్యక్షతన మంగళవారం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీకి తిరిగి ఎలా పట్టాలెక్కించాలి? అన్న విషయంపై తాను అనేక మంది నుంచి సలహాలు స్వీకరించానని, సమాలోచనలు కూడా జరిపానని అన్నారు.

వారు చెప్పిన విషయాలను ఆచరణలో పెట్టడానికే ప్రయత్నాలు చేస్తున్నానని పేర్కొనడం గమనార్హం. 'మీరందరూ ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై ఎంత నిరాశతో ఉన్నారో నాకు తెలుసు. ఆ ఫలితాలు బాధాకరం, షాకింగ్‌కు కూడా గురి చేశాయి' అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పెద్ద పరీక్షలో ఉందని, నిబద్ధత, అంకిత భావం, సంకల్పం, స్ఫూర్తి అన్న విషయాల్లో పార్టీ పరీక్షను ఎదుర్కొంటోందని, అందుకే అన్ని స్థాయిల్లోని నేతలు ఐకమత్యంతో ఉండాలని హితవు పలికారు. అందరికీ పార్టీ శ్రేయస్సే పరమావధి కావాలని, పార్టీ ఐకమత్యంగా ఉండేందుకు చేయాల్సిందంతా చేస్తానని పార్టీ ఎంపీలకు సోనియా హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రయాణిస్తున్న మార్గం ఇప్పుడు సవాళ్లతో కూడుకుందని, ఇంతకు ముందు ఎన్నడూ లేనంత సవాళ్లను ఎదుర్కొంటున్నారని సోనియా అన్నారు. కాంగ్రెస్ పునరుత్థానం కేవలం పార్టీ కోసం మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంతో పాటు యావత్ భారతం కోసం కూడా పార్టీ పునరుత్థానం కావాల్సిన అవసరం ఉందని సోనియా నొక్కి చెప్పారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 5:(నేటినిజం ప్రతినిధి):మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పాత బస్టాండ్ లో బి.సి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బిసి విద్యార్థి సంఘం సభ్యులతో ,ఆర్.టి.సి.సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేప్రారంభించారు .అనంతరం ఎస్పీమాట్లాడుతూబస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం రోజు ప్రయాణించే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు దోహదపడుతుంది అని అన్నారు.రోజూ రోజుకీ పెరుగుతున్న భానుడి ప్రతాపం" నుంచి మన ఆరోగ్యం కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు పాటించలని ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొంది పడదెబ్బ తాకకుండా ఆరోగ్యంగా ఉండాలని చెప్పారుఅనంతరం ఆర్.టి.సి కార్గో సేవల ద్వారా భక్తులకు భద్రాది సీతారాముల కల్యాణ తలంబ్రాలను అందజేస్తున్నని అని సిరిసిల్ల డిపో మేనేజర్ మనోహర్ అన్నారు..ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కి భద్రాది సీతారాముల కల్యాణ తలంబ్రాలను అందజేసారు..

డ్యూరోఫ్లెక్స్ సౌండ్స్ ఆఫ్ స్లీప్ 2.0 కోసం తెలుగులో 'జాబిలి' ఆవిష్కరణ

ప్రముఖ సంగీత కళాకారుడు సిద్ధార్థ్ మహదేవన్ పాడారు



నేషనల్, మార్చి 2021:చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకుతెస్తూ, భారతదేశంలోని ప్రముఖ స్లీప్ సొల్యూషన్స్ బ్రాండ్ డ్యూరోఫ్లెక్స్ సౌండ్స్ ఆఫ్ స్లీప్ యొక్క రెండవ సీజన్‌తో తిరిగి మనముందుకు వచ్చింది,ఒక ప్రత్యేకమైన డిజిటల్ మ్యూజిక్ ప్రాపర్టీ,సంగీత పరిశ్రమలోని కొందరు ప్రముఖులతో కలిసి అసలైన లాలిపాటలు రూపొందించబడ్డాయి.హిందీ, బెంగాలీ, తమిళ లాలిపాటల విజయం తర్వాత, మొత్తం 10 మిలియన్లకు పైగా వీక్షణలను సంపాదించిన, బ్రాండ్ తమ నాల్గవ పాటను తెలుగులో మైమరిపించే సిద్ధార్థ్ మహదేవన్గాత్రంతో జాబిలీలో విడుదల చేసింది.ఈ లాలిపాట, నిద్రించే వ్యక్తి ప్రకాశించే చంద్రుని మధ్య జరిగే మధురమైన సంభాషణ.స్లీపర్ తీపిగా చెబుతుందిచంద్రుని ప్రకాశం లేకుండా రాత్రి ఖాళీగా అనిపిస్తుందని, చంద్రుని ఆకాశంలో ప్రకాశించమని దాని అందమైన కాంతిని కోల్పోవద్దని నిద్రించే వ్యక్తి తీయగా చెబుతారు. 'జాబిలి' చంద్రుని ప్రకాశం నిద్రపోయే వ్యక్తి ప్రశాంతంగా నిద్రించడానికి ఎలా సహాయపడుతుందో మరియు అదే లేకపోవడం వల్ల నిద్రపోయే వ్యక్తి గాఢమైన ప్రశాంతమైన నిద్రలోకి జారుకోవటం ఎంత కష్టమవుతుంది అనే దాని గురించి విశదీకరిస్తుంది. ఈ బ్రాండ్, సంగీతాన్ని నిద్రకు ఉపకరించేలా ఉపయోగించడాన్ని పునరుజ్జీవింపజేయడం వారి పిల్లలను ఓదార్పు లాలిపాటలతో ప్రశాంతంగా నిద్రపోయేలా చేయడంలో నూతన తల్లిదండ్రులకు సహాయం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.దేశవ్యాప్తంగా అత్యధిక ప్రేక్షకులకు చేరువ కావాలనే లక్ష్యంతో,ప్రసిద్ధ సంగీతకారులతో బ్రాండ్ అనుబంధించబడింది. అసలైన లాలిపాటలను కంపోజ్ చేసిన మరియు సౌండ్స్ ఆఫ్ స్లీప్‌ను ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉండే అత్యంత ప్రత్యేకమైన డిజిటల్ మ్యూజిక్ ప్రాపర్టీలలో ఒకటిగా మార్చిన ప్రఖ్యాత సంగీతకారులతో అనుబంధించబడిన బ్రాండ్.అసలైన లాలిపాటలను కంపోజ్ చేసిన మరియు సౌండ్స్ ఆఫ్ స్లీప్‌ని ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉండే అత్యంత ప్రత్యేకమైన డిజిటల్ మ్యూజిక్ ప్రాపర్టీలలో ఒకటిగా మార్చారు. ప్రాపర్టీపై వ్యాఖ్యానిస్తూ, డ్యూరోఫ్లెక్స్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ స్మితా మురార్కాఇలా అన్నారు,"ఈ సౌండ్స్ ఆఫ్ స్లీప్ సీజన్ మాకు చాలా ప్రత్యేకమైనది, ఎందుకంటే ఈ మా మొదటి ఒరిజినల్ లాలీ పాటలను మేము భారతదేశ ప్రజలకు అందించగలిగాము.సౌండ్స్ ఆఫ్ స్లీప్ 2.0తో మేము పెద్ద సంఖ్యలో వినియోగదారులను విజయవంతంగా చేరుకోగలిగాము మరియు భారతదేశం మెరుగ్గా నిద్రపోవడానికి సహాయపడే దృష్టిని పొందగలిగాము.మేము మరింత మెరుగైన మరియు బలమైన ప్రచారంతో వచ్చే ఏడాది తిరిగి రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాము మరియు మా ప్రేక్షకులకు ఆరోగ్యకరమైన నిద్రను అందించడంలో ఎల్లప్పుడూ మా మద్దతును అందిస్తాము." ఈ ఆస్తిలో భారతదేశంలోని వివిధ ప్రాంతీయ భాషలైన హిందీ, తమిళం, బెంగాలీ మరియుతెలుగు భాషలలో పాడే నాలుగు లాలిపాటలు ఉన్నాయి.

అలాంటి పథకం ఇక్కడ తప్ప మరెక్కడా లేదు : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 5:: దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నామని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దళిత జాతి ఎన్నో అవమానాలకు, అణిచివేతలకు గురైందన్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినప్పటికి ఇంకా అక్కడక్కడ వివక్షత కొనసాగడం బాధాకరమన్నారు.

ఇలాంటి వివక్షతను అందరం అణచి వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాంటి వ్యవస్థను కూకటివేళ్లతో సహా పెకలించి వేయాలని పిలుపునిచ్చారు. దళితులు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన వల్ల దళితులకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ఉద్యోగాలతో పాటు, అన్ని రంగాల్లో కూడా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని , ఇటీవల ఎక్సైజ్ శాఖ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 30 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. దళిత బంధు ద్వారా ఒక్కో ఎస్సీ కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందచేయడమే కాక, దళితులకు అన్ని రంగాలలో, ఆర్థిక వనరులు ఉన్న ప్రతి చోట అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి పేర్కొన్నారు.

బడుగు, బలహీన వర వర్గాల జాతులు చైతన్యమవ్వాలని, అసమానతలు రూపుమాపటంలో కలిసి రావాలని అన్నారు. జిల్లాలో పేదరికాన్ని, వలసలను రూపుమాపి ఇక్కడి వారికి ఇక్కడే ఉద్యోగాలు కల్పించి జిల్లా వాసులు సుఖ సంతోషాలతో జీవించేల చేయడమే తన ధ్యేయమన్నారు. తన ఊపిరి ఉన్నంతవరకు జిల్లా కోసం పనిచేస్తానని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దళిత బంధు కింద 17 ట్రాక్టర్లు, 2 బొలెరో లు, గూడ్స్ వాహనాన్ని లబ్దిదారులకు అందజేశారు. అంతేకాక కులాంతర వివాహాలు చేసుకున్న నాలుగు జంటలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. స్టడీ సర్కిల్ ద్వారా గ్రూప్స్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు.

కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ కె. సి నరసింహులు ,వైస్ చైర్మన్ తాటి గణేష్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యాదయ్య, జిల్లా అధికారులు, దళిత సంఘాల నాయకులు మల్లె పోగు శ్రీనివాస్, బోయిన్ పల్లి నరసింహులు, మంత్రి నరసింహ,కావలి కృష్ణయ్య,సూర్య ప్రకాష్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలరాజ్, బాలయ్య, ఉద్యోగ సంఘ నాయకులు చంద్రనాయక్, రాజీవ్ రెడ్డి, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు రాజగోపాల్, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్, జగ్జీవన్ రామ్ కలలను సాకారం చేస్తున్న సీఎం కేసీఆర్ : మంత్రి గంగుల

కరీంనగర్ , ఏప్రిల్ 5: (నేటినిజం ప్రతినిధి): మహనీయులు డా.బీఆర్ అంబేద్కర్, జ్యోతిబా పూలే, బాబు జగ్జీవన్ రామ్ కన్న కలలను సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నారనిబీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో హుజరాబాద్ నియోజకవర్గం దళిత బందు లబ్ధిదారులకు వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు వాహనాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్, జ్యోతిబా పూలే బాబు, డాక్టర్ జగ్జీవన్ రామ్ దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు.. దళితులు వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడి ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి రావాలనే సంకల్పంతో ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు.

ఈరోజు వారి కన్న కలలను మరో మహనీయుడు కేసీఆర్ నిజం చేస్తూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని మంత్రి కొనియాడారు. దళితులు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో దళిత బంధు పథకం ప్రవేశ పెట్టారన్నారు. ఒక్క రూపాయి కూడా బ్యాంకు లింకేజీ లేకుండా 10 లక్షల రూపాయలను నేరుగా వారి అకౌంట్లలో జమ చేస్తున్నామని మంత్రి తెలిపారు.

దళితులు వారు కోరుకున్న రంగాల్లో ఎదిగేందుకు మంచి యూనిట్లను ఎంచుకొని ఆర్థిక సాధికారత సాధించాలన్నారు. కరీంనగర్ నియోజకవర్గం లోని 100 మంది దళిత బంధు లబ్ధిదారులకు దళిత బంధు మంజూరు ప్రొసీడింగ్స్, బ్యాంకు పాస్ బుక్ లను అందజేశామన్నారు.

ఈ సందర్భంగా మంత్రి 19.82 కోట్ల విలువైన 270 వాహనాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, మేయర్ వై సునీల్ రావు, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, సురేష్, అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ విట్టల్,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌కు ఘన నివాళులు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 5:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో లో మంగళవారం జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ,మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్రావు,కౌన్సిలర్లు , కొ ఆప్షన్ మెంబర్,అధికారులు, సిబ్బంది దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులు అర్పించారు. దివంగత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాధవి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన దేశానికి చేసిన సేవలను మరొకసారి స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సిరిగిరి రామచంద్రం , , మారం కుమార్ , జొగం శంకర్ ,జడల లక్ష్మీ, టీఆర్ఎస్ నాయకులు కొండ కనకయ్య , బిజెపి నాయకులు రామతీర్థపు హరీష్ కోఆప్షన్ సభ్యులు సర్వర్ బాబున్,మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

చెక్క పల్లిలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 5:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ రూరల్ చెక్కపల్లి గ్రామం లో మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి వారు చేసిన త్యాగం పోరాటాలను స్మరించుకొని వారి సేవలను కొనియాడారుఈకార్యక్రమంలో ముఖ్య అతిథులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు మరియు రూరల్ జడ్పీటీసీ ఏష వాణీ తిరుపతి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎడపల్లి మహేష్ , గ్రామ ప్రథమ పౌరులు అడ్డిక జైపాల్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి గ్రామ ఎంపీటీసీ వెల్మ నర్సవ్వ బాల్ రెడ్డి, ఎదురుగట్ల సర్పంచ్ సోయినేని కరుణాకర్, ఉపసర్పంచ్ తలారి మంజుల-సురేష్ , ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్రల తిరుపతి మాదిగ, ఎంఎస్ఎఫ్ రాజన్న జిల్లా కో ఆర్డినేటర్ సుంకపాక దామోదర్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా కన్వినర్ ఎడపల్లి అనిల్ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి ఎడపల్లి నాగరాజు, టీఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ఎడపల్లి విష్ణు, లింగంపల్లి నర్సయ్య అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి జింక అనిల్, సహాయ కార్యదర్శి ఎడపల్లి స్వామి,కుల పెద్ద మనిషి కాదాసు పోషయ్య రజక సంఘం నాయకులు నేరెళ్ల నర్సయ్య, నేరెళ్ల శ్రీనివాస్, ఎడపల్లి అంజి, కాదాసు అనిల్, ఆటో యూనియన్ అధ్యక్షులు మాగ్గుల్, సింగారపు సంజీవ్, ఎలగందుల రామ్ లక్ష్మణ్ సింగారపు ప్రశాంత్, ఎడపల్లి గంగరాజు,, ఎడపల్లి అరుణ్, ఎడపల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

వరంగల్, ఏప్రిల్ 5:ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తొర్రూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ దగ్గర ఏరియాలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై గంధ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని పాకాల గ్రామానికి చెందిన రాచకొండ విజయ్ (30) అనే వ్యక్తి సోమవారం అర్ధరాత్రి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఎస్సై తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని,వివరాలు సేకరించారు. విజయ్ అప్పుల బాధ కారణంగా తాగుడుకు బానిసై ఆత్మహత్యకు పాల్పడినట్లుగా నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి రాచకొండ లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు

దళితుల జీవితాల్లో నిజమైన వెలుగులు నిండాలి : మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, ఏప్రిల్ 5:: దళితుల జీవితాల్లో నిజమైన వెలుగులు నిండాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలోని కొల్గూరు గ్రామంలోని 129 మంది దళిత బంధు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, యూనిట్‌లను హరీశ్‌రావు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి రోజున దళితబంధు లబ్ధిదారులకు యూనిట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఒక పథకం కింద ఒక్కో లబ్ధిదారుడికి రూ. 10 లక్షల నగదు బదిలీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నేటి నుంచి దళితబంధు యూనిట్‌ల ద్వారా లబ్ధిదారులు సంపాదించుకునే ప్రతి పైసా వారిదేనని స్పష్టం చేశారు. దళితులు వ్యాపార వృద్ధి సాధించి, అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలవాలని సూచించారు. పార్టీలకు అతీతంగా ఈ పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేసి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు.

మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 5:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ మండలం మండల పరిషత్ లో దళిత బంధువుడు మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమర యోధుడు బాబు జగ్జీవన్ రామ్ 105వ జయంతి వేడుకలు మండల పరిషత్ అధ్యక్షురాలు బుర వజ్రమ్మ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఎంపీపీ వజ్రమ్మ మాట్లాడుతూ భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత దేశ మాజీ ఉప ప్రధాని మంత్రి బాబు జగ్జీవన్ రామ్ కు దక్కిందన్నారు దేశ ప్రజల సంక్షేమం కోసం వారి శ్రేయస్సు కోసం ప్రాణాలు సైతం ప్రాణంగా చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ ఒక్కరు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి మ్యాకల రవి వైస్ ఎంపీపీ ఆర్ సి రావు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వనపర్తి దేవరాజు ఎంపీటీసీ బుర్ర లహరి శేఖర్ , సర్పంచులు ఎంపిడిఓ నరేష్ ఆనంద్, ఎంపిఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం: జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

నేటినిజం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి , ఏప్రిల్ 5: కుల రహిత సమాజం కోసం చేసిన కృషి చేసిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం డా. జగ్జీవన్‌రామ్ 115వ జయంతిని పురస్కరించుకొని స్థానిక బి.ఆర్. అంబేద్కర్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి, జిల్లా ఎస్పీ బి.కె. రాహుల్ హెగ్డే లు డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆదర్శనేత డా. జగ్జీవన్ రామ్ అని అన్నారు. డా. బాబు జగ్జీవన్‌రామ్ వంటి మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన తెలిపారు. అన్ని వర్గాలకు సమానత్వాన్ని చాటి చెప్పిన మహనీయుడన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఆయన కేబినెట్ మంత్రిగా సుదీర్ఘ కాలం సేవాలందించారన్నారు. 1971 ఆందోళన సమయంలో డా. జగ్జీవన్ రామ్ రక్షణ మంత్రిగా పనిచేశారన్నారు. డా. జగ్జీవన్ రామ్ బోధనలు, ఆశయాలకు అనుగుణంగా మనందరం నడుచుకోవాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, పూజ్య బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాల సాధన దిశగా సీఎం కెసిఆర్ దళిత బంధు వంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్య ప్రసాద్, ఎన్. భీమ్యానాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు గడ్డం నర్సయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అకునూరి శంకరయ్య, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి టి. శ్రీనివాస రావు, ఎస్సీ సంక్షేమ అధికారి కె. భాస్కర్ రెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, దళిత సంఘాల నాయకులు కత్తెర దేవదాస్, రాగుల రామచంద్రం, అకునూరి బాలరాజు, అంకని భాను, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం సందర్భంగా సెంటర్ లైటింగ్ ఏర్పాటు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 5:(నేటినిజం ప్రతినిధి):: సిరిసిల్ల పట్టణంలో 13వ వార్డులో రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింల సౌకర్యార్థం మంగళవారం సెంటర్ లైటింగ్ ను కౌన్సిలర్ నేరేళ్ల(జాగిరి) శైలి శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నేరేళ్ల(జాగిరి) శైలి శ్రీకాంత్ గౌడ్ మైనార్టీ యువకులకు రంజాన్ మాసం సందర్భంగా స్పోర్ట్ స్పిరిట్ ఉండాలనే ఉద్దేశ్యంతోక్రికెట్ కిట్టు, షటిల్ బ్యాట్ లు అందజేశారు. అనంతరం వార్డు యువకులు కౌన్సిలర్ కౌన్సిలర్ నేరేళ్ల(జాగిరి) శైలి శ్రీకాంత్ గౌడ్ ను శాలువాతో సన్మానించారు.

పలు ఎంట్రన్స్ టెస్టులకి తేదీలు ప్రకటించిన ఏపీ ఉన్నత విద్యామండలి

అమరావతి, ఏప్రిల్ 5:పలు కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఎంట్రన్స్ టెస్టులు వివరాలను ఏపీ ఉన్నత విద్యా మండలి నేడు ప్రకటించింది. జులై 4 నుంచి జులై 12 వరకు ఈఏపీసెట్ నిర్వహించనున్నారు. జులై 13న ఎడ్ సెట్, లాసెట్, పీజీ ఎల్ సెట్ జరుపనున్నారు. జులై 18 నుంచి జులై 21 వరకు పీజీ ఈసెట్ నిర్వహిస్తారు. జులై 22న ఈసెట్, జులై 25న ఐసెట్ ఉంటాయి. కాగా, ఈఏపీసెట్ కు సంబంధించి? జులై 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఇంజినీరింగ్ పరీక్షలు, జులై 11, 12 తేదీల్లో అగ్రికల్చర్ పరీక్షలు నిర్